## క్లుప్తంగా

### షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం


దగ్ధమైన పత్తితో రైతు

నడికూడ : షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధమైన ఘటన మండలంలోని నర్సక్కపల్లె గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. నర్సక్కపల్లెకు చెందిన జింకజువా తిరుపతి పత్తి ఇంట్లో నిలువ చేయగా ప్రమాదశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి దగ్ధమైంది. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పరకాల ఫైర్‌స్టేషన్ సిబ్బంది చేరుకుని మంటలు చల్లార్చారు. సుమారు 8 క్వింటాల పత్తి కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత రైతును ఓదార్చారు. ప్రభుత్వం బాధితుడి ఆదుకోవాలని కోరారు.

### చికిత్స పొందుతున్న వివాహిత మృతి



ఆత్మకూరు : పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన యువతి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. వివరాలిలా.. మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన గోనె రజిత (39) ఈనెల 16న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా కూతురు స్వాతి గమనించి బంధువుల సాయంతో 108లో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించింది. కాగా రజిత పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందింది. మృతురాలి తల్లి కళమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రజిత ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులు కారణమని తెలుస్తోంది.

### గాయపడ్డ విద్యార్థి..



దామెర : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థి మృతి చెందిన ఘటన మండలంలోని దుర్గంపేట్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఈనెల మండలంలోని దుర్గంపేట్‌కు చెందిన మోతె సంతోశ్ (15) రోడ్డు ప్రమాదానికి గురై గాయాలపాలు కాగా కుటుంబీకులు హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స కోసం చేర్చారు. కాగా సంతోశ్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం మృతి చెందాడు. సంతోష్ ఊరుగొండలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు.

### విద్యుదాఘాతంతో పాడిగేదెలు..

దామెర : విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతి చెందిన ఘటన మండలంలోని ఓగ్లాపూర్ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. దామెరకు చెందిన మిరాల శరబంధంను అతడి పాడి గేదెలు ఓగ్లాపూర్ సమీపంలో మేతకు తీసుకెళ్లాడు. కాగా గేదెలు తెగి ఉన్న విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. విద్యుత్ తీగలు తెగిపడిన క్రమంలో గేదెలు మృతి చెందిన నేపథ్యంలో ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని, బాధితులకు పరిహారం ఇప్పించేందుకు చొరవ తీసుకుంటానని విద్యుత్ శాఖ ఏఈ గుర్రం రమేశ్ తెలిపారు.

### భగవద్గీత ప్రచారం



ఆత్మకూరు : మండల కేంద్రంలో, మండలంలోని కటాక్షపూర్‌లో త్రైత సిద్ధాంతం–హిందూ జ్ఞానవేదిక–ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం భగవద్గీత ప్రచారం నిర్వహించారు. భగవద్గీత గ్రంథంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జ్ఞానవేదిక నిర్వాహకులు దేవేంద్ర, పంచాక్షరి, శ్రీనాథ్ శ్రేష్ఠి, రవీంద్రరెడ్డి, వెంకటాచార్యులు, రాజు, వీరయ్య, ఓంప్రకాశ్, విద్యాధర్, రాకేశ్, సుధాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### స్వయం పాలన దినోత్సవం



దామెర : మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో స్వయం పాలన దినోత్సవాన్ని శుక్రవారం వేడుకగా నిర్వహించారు. డీఈఓగా దామెర వినయ్, ఎంఈఓగా అంబాల వంశీ, హెచ్‌ఎంగా ఎడ్ల అపరంజి వ్యవహరించగా పలువురు ఉపాధ్యాయులుగా తరగతులు బోధించి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేశ్వరి, ఎస్‌ఎంసీ చైర్మన్ గోనెల సురేశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

హనుమకొండ జిల్లాలోని పలు మండలాల్లో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరకాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మండలాల్లో బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు కేక్ కట్ చేశారు. శాయంపేట ఎంజేపీ గురుకుల స్కూల్‌లో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ ఆధ్వర్యంలో హరితహారం నిర్వహించారు.

–సాక్షి నెట్‌వర్క్


పరకాల : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి, తదితరులు


శాయంపేటలో..


ఆత్మకూరు : పూజలు చేస్తున్న నాయకులు


కమలాపూర్‌లో..


ఎల్కతుర్తిలో..


ధర్మసాగర్‌లో..


నడికూడలో..


ఐనవోలులో..


భీమదేవరపల్లి : ముల్కనూరులో..


దామెరలో..

# ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు

● కేడీసీసీబీ డైరెక్టర్ పోరండ్ల కృష్ణప్రసాద్


మాట్లాడుతున్న కృష్ణప్రసాద్

కమలాపూర్ : నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు కేడీసీసీబీ డైరెక్టర్ పోరండ్ల కృష్ణప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే రాజేందర్ బీజేపీ, బీఆర్‌ఎస్ కార్యకర్తల మధ్య జరిగిన గొడవలో బీఆర్‌ఎస్ కార్యకర్తలకు గాయాలు కాలేదని, పంగిడిపల్లి సర్పంచ్ చేలికె శ్రీనివాస్ లేడని ఇటీవల ప్రెస్ మీట్‌లో చెప్పడాన్ని తప్పుపట్టారు. ఎమ్మెల్యే రాజేందర్ వ్యాఖ్యలు సరికాదన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలకు గాయాలైన, సర్పంచ్ శ్రీనివాస్ ఘటనలో ఉన్న వీడియోలను ఎమ్మెల్యే రాజేందర్‌కు పంపించామని చెప్పారు. సదరు వీడియోలను చూసి నిజమేంటో తెలుసుకోవాలని తెలిపారు. గూండా రాజకీయాలు ఎవరు చేస్తున్నారనేది ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. సమావేశంలో ఎంపీపీ రాణి శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ సంపత్‌రావు, డైరెక్టర్ సత్యనారాయణరావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సర్పంచ్ విజయ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు వెంకటేశ్వర్లు, సుగుణాకర్‌రావు, ఆర్‌బీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు ప్రదీప్‌రెడ్డి, నవీన్‌కుమార్, లక్ష్మణ్‌రావు, అశోక్, మల్లారెడ్డి, రవి, రమేష్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దు : ఎమ్మెల్యే



పరకాల : పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. శ్రీకుంకుమేశ్వర స్వామి ఆలయంలో చేపట్టిన పనులను పరిశీలించి చైర్మన్ గందె వెంకటేశ్వర్లుకు సూచనలు చేశారు. అనంతరం కొత్త మున్సిపల్ భవన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

## పురుగు మందుల వాడకంలో జాగ్రత్త


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు

కమలాపూర్ : రైతులు పంట పొలాలకు పురుగు మందులు పిచికారి చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) రాజు కోరారు. మండలంలోని గూడూరు గ్రామంలోని రైతు వేదికలో ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో క్రిమి సంహారక మందుల వాడకం, జాగ్రత్తలపై శుక్రవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పంట పొలాల్లో పురుగు మందులు పిచికారి చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం క్రిమి సంహారక మందులు వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలకు సంబంధించి ఆ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రవీందర్‌రెడ్డి, చంద్రమౌళి, రంజిత్ రైతులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కమలాపూర్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ప్రజాప్రతినిధులతో కలిసి ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్టు తెలిపారు. పేదలు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ పాలెపాక రాణి, పీఏసీఎస్ చైర్మన్ పేరాల సంపత్‌రావు, కేడీసీసీబీ డైరెక్టర్ పోరండ్ల కృష్ణప్రసాద్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెండ్యాల రవీందర్‌రెడ్డి, సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ మాటం రమేశ్, ఆర్‌బీఎస్ కన్వీనర్ ఇమ్మడిశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీలు ఇంజపెల్లి రామస్వామి, కోఆప్షన్ సభ్యుడు ఖాజా హసనొద్దీన్, నాయకులు మారెపెల్లి నవీన్‌కుమార్, లాండిగె లక్ష్మణ్‌రావు, మాటం అశోక్, మొండెద్దుల రాజమౌళి, పసరగొండ నాగేందర్, రవి, జవ్వాజి కుమారస్వామి, బైస శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే చొరవ


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, తదితరులు

నడికూడ : గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చొరవ తీసుకుంటున్నారని ఎంపీపీ మచ్చ అనసూర్య తెలిపారు. మండలంలోని చౌటుపర్తి శివారులోని గొల్లపల్లెలో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎమ్మెల్యే ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణమూర్తి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, నాయకుడు గణపతిరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

శాయంపేట : కేవీపీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర డైరీని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చలమల్ల రాజు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడు బొట్ల కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎల్‌ఎం కృష్ణకు బెస్ట్ లీడర్‌షిప్ అవార్డు


అవార్డు అందుకుంటున్న వస్కుల కృష్ణ

దామెర : మండలంలోని కోగిల్వాయి జేఎల్‌ఎం వస్కుల కృష్ణకు బెస్ట్ లీడర్‌షిప్ అవార్డు అందుకున్నారు. ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన సమ్మేళనంలో కృష్ణకు ట్రాన్స్‌కో, జెన్కో చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ దేవులపల్లి ప్రభాకర్‌రావు అవార్డు అందజేశారు. కృష్ణ ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా కృష్ణను సంఘం నాయకులు దానయ్య, రౌతు రమేష్, మాతంగి శ్రీనివాస్, ఆరెపల్లి మోహన్, కుమారస్వామి, జడల రవి, విజయ్ తదితరులు అభినందించారు.

## చేపల మార్కెట్ సౌకర్యం కల్పించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పరకాల : సుమారు 40 ఏళ్లుగా రోడ్లపై చేపలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ మత్స్యకార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్ స్వామికి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడారు. మత్స్యకార్మికులు సరైన మార్కెట్ లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మల విజేందర్, పరకాల మండల అధ్యక్షుడు బొజ్జం స్వామి, కార్యదర్శి మోరె స్వామి, పరకాల మార్కెట్ అధ్యక్షురాలు వీర్ల మంజుల, ప్రధాన కార్యదర్శి హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పుతున్న ఇనగాల వెంకట్రాంరెడ్డి

నడికూడ : మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన పలువురు పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వెంకట్రాంరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వెంకట్రాంరెడ్డి మాట్లాడారు. గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళిత బంధు, ఇతర ప్రభుత్వ పథకాలు అర్హులకు అందడం లేదన్నారు. బడా నాయకుల కనుసన్నల్లో మాత్రమే అనర్హులకు పథకాలు వర్తింపజేస్తున్నారని ధ్వజమెత్తారు.

# కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం

● స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే టి.రాజయ్య


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య, నాయకులు

ధర్మసాగర్ (వేలేరు) : కార్యకర్తల సంక్షేమానికి బీఆర్‌ఎస్ పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తెలిపారు. వేలేరు మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త బిల్లా రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా పార్టీ ద్వారా చేయించిన బీమాకు సంబంధించిన రూ.2 లక్షల చెక్కును రాజు నివాసానికి వెళ్లి శుక్రవారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీ సభ్యత్వం కలిగి 60 ఏళ్లలోపు వయస్కులైన కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే బాధిత కుటుంబానికి బీమా అందిస్తామని తెలిపారు. పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షాన అనేక కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను పేద కుటుంబాలకు అందించేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, జెడ్పీటీసీ చాడ సరిత, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, ఎంపీటీసీ బాల్నె వెంకటేశ్వర్లు, నాయకులు బైరి శ్రీనివాస్, అమర్‌సింగ్, జోగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2న మత్స్య సొసైటీ ఎన్నికలు

● షెడ్యూల్ విడుదల


షెడ్యూల్ విడుదల చేస్తున్న విజయభాస్కర్

శాయంపేట : మార్చి 2న మండలంలోని పెద్దకోడెపాక మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారి విజయ భాస్కర్ తెలిపారు. ఆయన ఎన్నికల షెడ్యూల్‌ను తన కార్యాలయంలో శుక్రవారం విడుదల చేసి మాట్లాడారు. ఈనెల 21 నుంచి 23 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. 24న నామినేషన్లు పరిశీలించి సాయంత్రం 5 గంటలకు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. 25న ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, అదే రోజు ఎన్నికల చిహ్నంతో తుది జాబితా ప్రకటిస్తామని చెప్పారు. మార్చి 2న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పెద్దకోడెపాక గ్రామంలోని రైతు వేదికలో ఎన్నికలు నిర్వహించి మధ్యాహ్నం 1.30 నుంచి ఓట్లను లెక్కించి తుది ఫలితాలను వెల్లడిస్తామని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రంతోపాటు ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో సమర్పించాలని సూచించారు. సంఘం సభ్యులు బలపర్చిన అభ్యర్థులు మాత్రమే పోటీకి అర్హులని స్పష్టం చేశారు. షెడ్యూల్ కులాలకు, తెగలకు చెందిన వారు రూ.500, బీసీలు రూ.750, ఇతరులు వెయ్యి రూపాయలు రుసుము నామినేషన్ రోజు చెల్లించాలని చెప్పారు. ఓటర్లు తప్పనిసరిగా పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో గుర్తింపు కలిగి ఉండాలని తేటతెల్లం చేశారు. ఎన్నికల రోజు కోవిడ్ నిబంధనలు పాటించాలని కోరారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్‌కు బాటలు


పుస్తకాలు అందజేస్తున్న శ్రీనివాస్, తదితరులు

ధర్మసాగర్ : విద్యతోనే ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోగలరని జాతీయ సాంకేతిక విద్యాసంస్థ (నిట్) పూర్వ విద్యార్థుల సంఘం వరంగల్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆస్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని వివిధ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై శుక్రవారం నిర్వహించిన సమావేశానికి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. శ్రమ, మేధస్సుతో ఏర్పడిన జ్ఞానంతో నిర్మితమైన సమాజంలో జీవిస్తున్నామని తెలిపారు. ఆ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే బాధ్యత విద్యార్థుల మీదే ఉందన్నారు. ఆసక్తి, అభిరుచి మేరకే ఉన్నత విద్యను నిర్ణయించుకోవాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఆస్నాల శ్రీనివాస్ మాట్లాడారు. జూనియర్ కళాశాలలో నాణ్యమైన బోధన, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, తదితర అనేక సౌకర్యాలున్నాయని చెప్పారు. టెన్త్ తర్వాత కళాశాలలోనే ఇంటర్‌లో చేరాలని విద్యార్థులకు సూచించారు. నిట్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సుమారు 150 మంది విద్యార్థులకు రూ.50 వేల విలువైన ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో నిట్ అలుమ్ని కార్యదర్శి ప్రొఫెసర్ వేణు వినోద్, లయన్స్ క్లబ్ హనుమకొండ ఆత్మీయ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి, అధ్యాపకులు కరుణాకర్‌రెడ్డి, జ్యోతి, అశోక్‌కుమార్, బాబురావు, గణేష్, సదానందం, నిర్మల, ధర్మప్రకాష్, వేణుగోపాల్, రజని, అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భయాందోళన పోగొట్టేందుకే పరీక్ష

● ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షురాలు మిశ్రీన్


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఎల్కతుర్తి : పదో తరగతి విద్యార్థుల్లో వార్షిక పరీక్షల పట్ల భయాందోళన పోగొట్టేందుకే టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షురాలు మిశ్రీన్ సుల్తానా తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు శుక్రవారం టాలెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మిశ్రీన్ సుల్తానా మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు కీలకమని చెప్పారు. పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని వీడాలని సూచించారు. ప్రశాంతంగా పరీక్ష రాస్తే మెరుగైన ఫలితాలు రావడం ఖాయమన్నారు. విద్యార్థులు పరీక్షలపై ఆందోళన లేకుండా క్రమశిక్షణతో ప్రణాళికాయుతంగా చదవాలని సూచించారు. టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులకు అవగాహన కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మూల వేణు, ప్రిన్సిపాల్ సంధ్యారాణి పాల్గొన్నారు.

## ‘కంటి వెలుగు’ను వినియోగించుకోవాలి


కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అనిత

భీమదేవరపల్లి : కంటి వెలుగు కేంద్రాలను 18 ఏళ్ల కుపైబడ్డ ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీపీ జక్కుల అనిత కోరారు. మండల కేంద్రంలోని జెడ్పీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యలున్న పేదలు పరీక్ష చేయించుకుని కళ్లద్దాలు, అవసరమైతే శస్త్రచికిత్స, ఇతర సేవలు పొందాలని సూచించారు. పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ సాతూరి స్వాతి నాగరాజు, ఎంపీటీసీ సాతూరి రమ ఆంజనేయులు, మెడికల్ ఆఫీసర్ రెహ్మాన్, ఎంపీహెచ్ఈఓ కేఎల్‌ఎన్ స్వామి, శ్యామల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఆత్మకూరు : మండల కేంద్రంలోని శివాలయంలో, కటాక్షపూర్‌లోని కోటగుళ్లు (రామలింగేశ్వరస్వామి ఆలయంలో), పెద్దాపూర్‌లోని మినీ రామప్ప ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వంగాల బుచ్చిరెడ్డి తెలిపారు. కటాక్షపూర్‌లో ఏర్పాట్లను సీఐ కుమార్, సర్పంచ్ మచ్చిక యాదగిరి పరిశీలించారు.